

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీని అందజేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండ

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ, సెప్టెంబర్ 24 : కార్పొరేట్ దవాఖానల్లో శస్త్ర చికిత్స చేయించుకునే కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కర్నూల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అయిజ పట్టణానికి చెందిన లక్ష్మికి రూ. 3లక్షల ఎల్‌వోసీ మంజూరు కాగా మంగళవారం చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, శివ, జయన్న, అశోక్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే బండ్ల

గద్వాల, సెప్టెంబర్ 24 : బాలికలు చదువుతోపాటు క్రీడలతోపాటు ఇతర అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో 68వ ఎస్ఎఫ్‌జీ అండర్-14-17 బాలికల జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం కొంత సేపు విద్యార్థునులతో కలిసి ఎమ్మెల్యే వాలీ బాల్ ఆడారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి గద్వాలకు పేరు తీసుకరావాలని సూచించారు. క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, నాయకులు విజయ్, ఆనంద్, మజీద్, రామకృష్ణ, గోవిందు, కుర్మన్న ధర్మనాయుడు, వీరేశ్, మహేశ్, గాంధీ పాల్గొన్నారు.

హామీల అమలుకు కృషి చేస్తున్నాం..

అమరచింతలో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, సెప్టెంబర్ 24 : ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్నామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని నాగల్‌కడ్మూర్, ధర్మాపూర్, చంద్రఘడ్ తదితర గ్రామాల్లో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ధ్రువీకరణ ప్రతాలను లబ్ధిదారులకు నాగల్‌కడ్మూర్ జీపీ కార్యాలయం, తాసీల్దార్ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్ చైర్మన్ గోపి, కమిషనర్ నూరుల్‌నబీ, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో నర్సింహయ్య, కాంగ్రెస్ పార్టీ కల్లు గీతా డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, అయ్యూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, జగన్‌రెడ్డి, వెంకటేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తదితరులు ఉన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

ప్రొబేషనరీ ఎస్సైలతో ఎస్పీ తోట శ్రీనివాసరావు

- ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్,సెప్టెంబర్ 24 : ప్రొబేషనరీ శిక్షణలో విధులపై అవగాహన పెంచుకొని బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు ప్రొబేషనరీ ఎస్సైలకు సూచించారు. శిక్షణను పూర్తిచేసుకొని 9నెలల పాటు ప్రొబేషనరీ ఎస్సైగా శిక్షణ పొందేందుకు జిల్లాకు వచ్చిన 8 మంది సివిల్ ఎస్సైలు మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిసి రిపోర్ట్ చేశారు. కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్సైలు సతీశ్‌కుమార్‌రెడ్డి, తరుణ్ కుమార్ రెడ్డి, కుమార్, స్వాతి, వెంకటేశ్ గౌడ్, కిరణ్ కుమార్, తారక, తేజస్విని ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా ₹,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల,సెప్టెంబర్ 24: తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు స్పెషల్ సమ్మరీ కింద బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్లతో వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాపై పలు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ అధికారి ఉండాలని, ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కొత్త ఓటర్ల నుంచి ఫారం-6 తీసుకోవడం, మృతిచెందిన, శాశ్వతంగా తరలిపోయిన వారి వివరాలు ఫారం-6,7లు స్వీకరించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. బూత్‌లెవల్ సూపర్‌వైజర్లు, ఏఈఆర్‌వోలు పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల రేష్నలైజేషన్ కోసం ప్రతిపాదనలు సిద్ధంగా ఉంచుకొని ఈఆర్‌వోనెట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. మృతిచెందిన లేదా శాశ్వతంగా తరలిపోయిన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పులేకుండా ఉండేందుకు తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు చర్యలు : అదనపు కలెక్టర్ నర్సింగరావు

నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో న్యూఇండియా లిటరసీ కార్యక్రమంపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ న్యూఇండియా లిటరసీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు క్షేత్ర స్థాయిలో అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతోపాటు వ్యక్తుల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. న్యూఇండియా లిటరసీ ద్వారా వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టడంతో నాగరికతలో కొత్త కల్పనకు దారితీస్తుందన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాల్లో నాలుగు మున్సిపాలిటీల్లో పని చేస్తున్న రీసోర్స్‌పర్సన్లు వలంటీర్లుగా పని చేయాలన్నారు. నిరక్షరాస్యత జాబితాను సేకరించి వలంటీర్లకు ఇచ్చిన ప్రొఫార్మాలో నమోదు చేయాలన్నారు. ఈ ఏడాది 51,703 మందిని అక్షరాసులుగా మార్చడంలో దోహదపడేలా చూడాలన్నారు. గతంలో పల్లె, పట్టణ ప్రగతి ద్వారా 1,81,114 మంది నిరక్షరాసులను గుర్తించినట్లు తెలిపారు. తక్కువ అక్షరాస్యత ఉన్న కేటీదొడ్డి, గట్టు, ధరూర్, అయిజ మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో అధికారులు శ్యాంసుందర్, సిద్ధప్ప, నర్సింహులు, దశరథ్, లక్ష్మారెడ్డి, అనిత, హంపయ్య పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్

తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 24 : తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించేందుకు స్పెషల్ సమ్మరీ కింద బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్లతో వీసీ నిర్వహించి ఓటరు జాబితాపై సూచనలు చేశారు. కొత్త ఓటర్ల ఎపిక్ కార్డులు ప్రింటింగ్ నిమిత్తం వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బీఎల్‌వోలు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. మృతిచెందిన లేదా శాశ్వతంగా తరలిపోయిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా ఉండేందుకు తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, ఆర్డీవో పద్మావతి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్‌నాయక్, తాసీల్దార్ చాంద్‌పాషా, ఈడీ విజయ్ తదితరులు ఉన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

గ్రామీణ నీటి వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల రూరల్,సెప్టెంబర్ 24 :గ్రామీణ నీటి వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని వాటర్‌మెన్లకు అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మిషన్ భగీరథ మొదటి దశ గ్రామ మంచినీటి సహాయకుడు శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటి సరఫరాను మెరుగుపర్చడం కోసం ప్రత్యేకంగా శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో గద్వాల, ధరూరు, కేటీదొడ్డి, గట్టు మండలాల్లో ఈనెల 27వ తేదీ వరకు శిక్షణ నిర్వహిస్తామని, రెండో దశలో అలంపూర్, ఉండవెల్లి, అయిజ, ఇటిక్యాల, మల్దకల్ మండలాల్లో అక్టోబర్ 1 నుంచి 5వ తేదీవరకు శిక్షణ ఉంటుందన్నారు. అలాగే మూడో దశలో వడ్డేపల్లి, రాజోళి, మానవపాడు మండలాల్లో అక్టోబర్ 7నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు సంబంధించిన అత్యవసరమైన అంశాలపై అవగాహన పెంచడం, పంచాయతీ స్థాయిలో నాణ్యమైన సేవలను అందించడం, అలాగే గ్రామస్తులు ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం ద్వారా మిషన్ భగీరథ లక్ష్యాలను సాకారం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ వెంటరమణ, ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీఈవో చంద్రకళ పాల్గొన్నారు.

నీటి నిర్వహణ సజావుగా కొనసాగాలి

గట్టు, సెప్టెంబర్ 24 : మిషన్ భగీరథ నీటి నిర్వహణ సజావుగా కొనసాగాలని మిషన్ భగీరథ(గ్రిడ్) ఈఈ పరమేశ్వరి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో నీటి సహాయకుల శిక్షణ శిబిరాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ శిక్షణ ద్వారా నీటి సహాయకులు చైతన్యవంతులై నీటి సరఫరాలో ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య, మిషన్ భగీరథ ఏఈ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సింగిరెడ్డి వాసంతి పరామర్శ

పెబ్బేరు, సెప్టెంబర్ 24 : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి మంగళవారం శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామంలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. సోమవారం బైక్ ప్రమాదంలో మృతి చెందిన తల్లీ, కూతురు స్వాతి, అశ్విత కుటుంబానికి భరోసా ఇచ్చారు. స్వాతి భర్త పురేందర్‌కు మనోధైర్యం కల్పించారు. అలాగే, వెంకటయ్య మృతి చెందగా పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నందిమల్ల అశోక్, మాజీ సర్పంచ్ సత్యం పాల్గొన్నారు.

108లో ప్రసవం : తల్లీబిడ్డ క్షేమం

ఉండవెల్లి, సెప్టెంబర్ 24 : మండలంలోని ఇటిక్యాల పాడు గ్రామానికి చెందిన శాలన్న నాయుడు భార్య దేవికి పురిటినొప్పులు రావడంతో 108కి సమాచారం ఇచ్చారు. గ్రామానికి చేరుకున్న 108సిబ్బంది రాధామోహన్, శ్రీశైలం వాహనంలో తరలిస్తుండగా ఇటిక్యాలపాడు స్టేజీ వద్దకు రాగానే దేవికి నొప్పులు అధికమయ్యాయి. సిబ్బంది వాహనాన్ని అక్కడే నిలిపి దేవికి సాధారణ ప్రసవం చేశారు. దేవికి మూడో కాన్పుగా పాప జన్మించడంతో తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం 108లో మానవపాడు మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి తరలించారు.

ఆలయంలో చోరీ

గద్వాల అర్బన్,సెప్టెంబర్ 24 : ఆలయంలో హుండీని గుర్తుతెలియని దుండగులు చోరీ చేసిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లోని వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి ఆలయంలో ఉన్న హుండీని అపహరించినట్లు తెలిపారు. హుండీతో పాటు విలువైన వస్తువులు ఎత్తికెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కల్యాణ్ కుమార్ పేర్కొన్నారు.

తాళం వేసిఉన్న ఇంట్లో చోరీ

- బంగారం, వెండి ఆభరణాలు అపహరణ

గోపాల్‌పేట, సెప్టెంబర్ 24 : తాళం వేసిన ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారు, వెండి ఆభరణాలు అపహరించిన ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు. గోపాల్‌పేటకు చెందిన కస్తూరి వేదవతి ఆమె భర్త శివ రాములు మంగళవారం ఉదయం ఇంటికి తాళం వేసి సొంత పని మీద బయటకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చి చూసే సరికి ఇంటికి వేసిన తాళం విరగొట్టి కనిపించింది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో దాచుకున్న అరతులం బంగారు, మూడుతులాల వెండి ఆభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

పెద్దమందడి, సెప్టెంబర్ 24: చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అల్వాల గ్రామంలో చోటుచేసుకున్నది. పోలీసులు కథనం ప్రకారం గ్రామానికి చెందిన హరిజన్ నర్సింహ(45) మంగళవారం చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చెరువు దగ్గరికి చేరుకొని గజ ఈతగాళ్ల సాయంతో నర్సింహను బయటికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వనపర్తి జిల్లా దవాఖానకు తరలించినట్లు ఎస్సై యుగంధర్‌రెడ్డి తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు సంతానం ఉన్నారు.

ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 24 : ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డేను పురస్కరించుకొని జాతీయ సేవా పథకం యూనిట్ 1,2,3,4 ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అదేవిధంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ మహిళా కళాశాలలో..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ అక్షర రూపంలో వినూత్న ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, వైస్ ప్రిన్సిపల్ ఉమా, ప్రోగ్రాం ఆఫీసర్లు ధామ్‌సింగ్, యాదగిరిగౌడ్, రామకృష్ణమూరిత, వెంకటస్వామి, అధ్యాపకులు మల్లికార్జున్, రాఘవేంద్ర, నాగలక్ష్మి, సునీతాబాయ్, మద్దిలేటి, స్వప్న, మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రూప, మంజుల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వనపర్తిలో ఎన్ఎస్ఎస్ రూపంలో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు

ధరూరు జూనియర్ కళాశాలలో ..

ధరూరు, సెప్టెంబర్ 24 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల గ్రౌండ్‌ను శుభ్రం చేసి, పరిసరాల పరిశుభ్రతతో కలిగే లాభాలను వివరించారు. అనంతరం అధ్యాపకుడు శ్రీనివాసులు మాట్లాడారు.కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన వానరాన్ని పరిశీలిస్తున్న యువకులు

వానరానికి వైద్యం

అయిజ, సెప్టెంబర్ 24 : పట్టణంలో గాయపడి నడవలేని స్థితిలో ఉన్న వానరానికి ఆటోడ్రైవర్ చికిత్స చేయించి మానవత్వాన్ని చాటుకున్నాడు. మంగళవారం పట్టణంలో రోడ్డు దాటుతున్న వానరాన్ని ఓ వాహనదారుడి వల్ల ప్రమాదవశాత్తు పడి గాయాలై నడవలేని స్థితిలో పడిపోయింది. దీంతో ఆటో డ్రైవర్ శేఖర్ కొందరు యువకుల సహకారంతో వానరాన్ని పశువైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది లేకపోవడంతో వెటర్నరీ మందుల దుకాణం యజమాని గాయాలైన వానరానికి చికిత్స అందించాడు. దీంతో తేరుకున్న వానరాన్ని తోట వానరాల దగ్గర విడిచిపెట్టారు. గాయాలైన వానరానికి మానవతా దృక్పథంలో వైద్యం అందించిన ఆటో డ్రైవర్‌ను ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో భీమేశ్‌గౌడ్, భగత్‌రెడ్డి, హరిగౌడ్, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు

కేటీదొడ్డి, సెప్టెంబర్ 24 : బడి బయట పిల్లలను పనులు మాన్పించి పాఠశాలకు పంపుతున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలని తెలుపుతున్నానని జీహెచ్ఎం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో రెండునెలలుగా పాఠశాలకు విద్యార్థులు కేవలం 50మందికి మించి రాకపోవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంఈవో సురేశ్‌తో అందరం ఇంటింటి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. దీంతో మంగళవారం 15 మంది బడిబయట విద్యార్థులను బడిలో చేరినట్లు తెలిపారు. దీంతో ఇప్పుడు విద్యార్థుల సంఖ్య 151కి చేరిందన్నారు.

బడికి వచ్చిన బడి బయట విద్యార్థులతో జీహెచ్ఎం వెంకటేశ్వరరావు

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

ఉండవెల్లి, సెప్టెంబర్ 24 : మండలంలోని తక్కశిల జిల్లా పరిషత్ పాఠశాలకు 2013-14 ఏడాదిలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.20వేలు విలువగల మైక్‌సెట్‌ను ప్రధానోపాధ్యాయురాలు అనితాబాయికి మంగళవారం అందజేశారు. పూర్వ విద్యార్థులు సుధాకర్, అనిల్‌కుమార్ గౌడ్, జయప్రకాశ్, శేఖర్‌గౌడ్, నరేశ్‌తోపాటుగా ఇతర పూర్వ విద్యార్థులు చందాలు సేకరించి తాము చదువుకున్న పాఠశాలకు మైక్‌పెట్‌ను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుందర్‌రెడ్డి, భాజభాషా, దాదామియ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

పెబ్బేరు, సెప్టెంబర్ 24 : పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని పెబ్బేరులో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మార్కెట్ చైర్‌పర్సన్‌గా గౌని ప్రమోదిని, వైస్‌చైర్మన్‌గా విజయవర్ధన్‌రెడ్డి, 11మంది డైరెక్టర్లను జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్‌సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, శ్రీరంగాపురం సింగిల్ విండో అధ్యక్షుడు జగన్నాథం, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 24 : జిల్లాలోని కోర్టుల పరిధిలో ఈనెల 28వ తేదీ శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత సూచించారు. లోక్ అదాలత్‌లో కక్షిదారులు రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్, సివిల్, కుటుంబ కలహాలు, సరిహద్దు, వివాహ కుటుంబ తగాదాలు , రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులు పరిష్కరించుకోవాలన్నారు.

జిల్లాలో 18.1మి.మీ. సగటు వర్షపాతం

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 24: జిల్లావ్యాప్తంగా 253.4 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కాగా సగటున 18.1మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అందులో అమరచింత మండలంలో 6.2మి.మీ, మదనాపురం 8.2, పెద్దమందడి 12.8, ఖిల్లా ఘణపురం 17.2, గోపాల్‌పేట 8, రేవల్లి 23.2, పాన్‌గల్ 11.8, వనపర్తి 9.2, కొత్తకోట 6, ఆత్మకూరు 8.2, పెబ్బేరు 57.2, శ్రీరంగాపురం 27.4 , పీపనగండ్ల 35.6, చిన్నంబావి 22.4 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది.

పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 24 : రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్టోబర్ 1వ తేదీన పురస్కారాలను అందించనున్నట్లు జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మమ్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సేవలందిస్తున్న వయోవృద్ధుల సంస్థలు ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని మలక్‌పేటలో ఉన్న దివ్యాంగుల సంక్షేమ భవన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారాన్ని www. wdsc. telangana.gov.in వెబ్‌సైట్ నుంచి పొందాలని , వివరాలకు 9652394751, 040-245590480 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

జిల్లాస్థాయి టార్గెట్ బాల్ క్రీడల్లో ప్రతిభ

అయిజ, సెప్టెంబర్ 24 : మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిలకొండలో జరిగిన 6వ జూనియర్ ఇంటర్ జిల్లా చాంపియన్ షిప్ జిల్లాస్థాయి టార్గెట్ బాల్ క్రీడల్లో అయిజ పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మోహన్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మహేందర్ తెలిపా రు. మహబూబ్‌నగర్ జట్టు పక్షాన విద్యార్థి పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచాడని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణల